# ప్రయాణం..నరకప్రాయం




రాయపర్తిలోని వరంగల్‌-ఖమ్మం జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలు

**జాతీయ రహదారిపై అడుగుకో గుంత**
- వాహనదారులకు తప్పని అవస్థలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

రాయపర్తి : వరంగల్‌-ఖమ్మం మధ్య ఉన్న జాతీయ రహదారి (ఎన్‌హెచ్‌-563) గుంతలమయంగా మారింది. ఇందులో భాగంగా వరంగల్‌ నుంచి మహబూబాబాద్‌ జిల్లా తొర్రూరు వరకు రహదారిపై అడుగుకో గుంత దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత వర్షాలకు అవి పెద్దవిగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో తూతూమంత్రంగా గుంతలపై తారు పూసినా వర్షాలకు అది కొట్టుకుపోయి మళ్లీ యథాస్థితికి చేరుకుంటుంది. జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు, పెద్ద ట్రక్కులు, గ్రానైట్‌ లోడు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఈ క్రమంలో రోడ్డుపై పడిన గుంతలను తప్పించబోయి లారీలు, కార్లు, టూవీలర్‌ వాహనాలు బోల్తాపడిన సంఘటన కోకొల్లలు. గుంతలను బాగు చేసేందుకు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నామమాత్రంగా పనులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**హెచ్చరిక బోర్డులు కరువు..**

ప్రమాదాలు జరిగే మూలమలుపుల వద్ద, గుంతలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టిన నాలుగు రోజులకే అవి మాయమవుతున్నాయి. కొన్ని మాత్రమే ఉన్నాయి. దీంతో వర్షాలతో గుంతల్లో నీరు నిలవడంతో ఈ మార్గంలో కొత్తగా ప్రయాణించే వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి జాతీయ రహదారిపై పడిన గుంతలను వెంటనే పూడ్చి ప్రమాదాల ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం..**

ఈ ఏడాది ఆగస్టు 15న రాయపర్తి మండలంలోని మైలారం, మొరిపిరాల గ్రామాల మధ్యలో ఉన్న ఎస్సారెస్పీ కల్వర్టుపై పడిన గుంతలను తప్పించబోయి లారీ, బస్సు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 17 మందికి తీవ్రగాయాలయ్యాయి. ప్రతీ రోజు గుంతలను తప్పించబోయి ప్రమాదాల బారిన పడుతున్న సంఘటనలు దర్శనమిస్తున్నాయి. గుంతలను పూర్తిస్థాయిలో పూడ్చాలని కోరుతున్నారు. అయితే జాతీయ రహదారిపై పడిన గుంతలను చూసి ఇటీవల మైలారం గ్రామానికి చెందిన యువకుడు సునిల్‌ కొన్నిటిని సిమెంట్‌తో పూడ్చిన అవి వర్షం కారణంగా కొట్టుకుపోతున్నాయి.

**గుంతలకు తోడు బూడిద లారీలతో సైతం..**

వరంగల్‌-ఖమ్మం జాతీయ రహదారి కావడంతో లారీల్లో బూడిద లోడ్‌తో అతివేగంగా నడుపుతున్నారు. దీంతో బూడిద ప్రయాణికుల కళ్లలో పడుతుండడంతో కన్నుమూసి తెరిచే లోపు గుంతల్లో జారి పడుతున్నారు. జాతీయ రహదారులపై బూడిద పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్‌ చేస్తున్నారు.

### చర్యలు తీసుకోవాలి



జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను తాత్కాలికంగా పూడ్చకుండా పునరావృతం కాకుండా చూడాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోకుంటే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

- ఎనగందుల యాదగిరి, రాయపర్తి

## జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న జర్నలిస్టులు

నర్సంపేట : జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని చైతన్యవంత కథనాలు రాయాలని టీడబ్ల్యూజేఎఫ్‌ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్‌ సూచించారు. ఈ మేరకు పట్టణంలో నియోజకవర్గ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు కిషన్‌, కొమ్ము రాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తున్న క్రమంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, ప్రజల పక్షాన అనేక సమస్యలు, అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే క్రమంలో దాడులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. అనంతరం నర్సంపేట నియోజకవర్గ అడ్‌హక్‌ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కుంటమల్ల అరవింద్‌, కో కన్వీనర్లుగా వల్లాజి సురేష్‌, కల్లెపు ప్రణీత్‌, బాదావత్‌ రవి, భూక్య వెంకట్‌, దోనాల రమేష్‌, ఇంగోలి అశోక్‌రావు, ఈదుల కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోడేటి అశోక్‌, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్‌, నాయకులు జినుకల రజనికుమార్‌, కొండపల్లి చంద్రమోహన్‌, కల్లెపు వెంకటేశ్వర్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కుటుంబాన్ని ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న పులి దేవేందర్‌

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్‌**

పర్వతగిరి : గుండెపోటుతో మృతిచెందిన హమాలీ కార్మికుడు వాకిటి రాజు ముదిరాజ్‌ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్‌ ముదిరాజ్‌ డిమాండ్‌ చేశారు. మండలంలోని ఏనుగల్‌ గ్రామానికి చెందిన రాజు శనివారం గుండెపోటుతో మృతి చెందగా మెపా జిల్లా ఉపాధ్యక్షుడు చెట్టబోయిన శ్రీనివాస్‌ ద్వారా విషయం తెలుసుకున్న దేవేందర్‌ ఆదివారం రాజు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏనుగల్లు గ్రామ ముదిరాజ్‌ సంఘం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు కష్టసుఖాల్లో, ఆపదలో ఉన్నప్పుడు అందరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో చెన్నారావుపేట మండల నాయకులు రొడ్డ కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, కార్యదర్శి నీరటి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, నాయకులు గొరబోయిన అశోక్‌, సారంగం, రవి, రాకేష్‌, చెట్టబోయిన రాములు, నర్ర సూరయ్య, తోట రాములు, మద్దు సత్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్‌ఎస్‌ఎస్‌ కవాతు

నల్లబెల్లి : రాష్ట్రీయ స్వయం సేవక్‌ సంఘ్‌ (ఆర్‌ఎస్‌ఎస్‌) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నల్లబెల్లి శాఖ ఆధ్వర్యంలో నేడు విజయదశమి ఉత్సవం, పథ సంచలన్‌ (రూట్‌ మార్చ్‌) కార్యక్రమంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఖంబ సపర్క ప్రముఖ్‌ మార్తా మార్కండేయ పిలుపునిచ్చారు. ఈమేరకు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్‌ శతాబ్ది ఉత్సవాలు దేశవ్యాప్తంగా విజయదశమి నుంచే ప్రారంభమయ్యాయని చెప్పారు.

## ‘ప్రత్యేక’ పాలనలో ప్రజలకు ఇబ్బందులు



సమావేశంలో మాట్లాడుతున్న లింగయ్య

ఐనవోలు : ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాదాసి ప్రభాకర్‌ అధ్యక్షతన సీపీఎం పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ.. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలు ప్రత్యేక అధికారుల పాలనలోకి వచ్చాయన్నారు. అప్పటి నుంచి గ్రామాలను పట్టించుకోవడం లేదని, కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. మండల కేంద్రంలో రోడ్డు, డ్రెయినేజీ సమస్యలను అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిధులు లేవంటూ దాటవేత సమాధానం చెబుతున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యదర్శి నాగరాజు, సుధాకర్‌, రాజు, రాజిరెడ్డి, రజిత, హసీనా, మానస తదితరులు పాల్గొన్నారు.

## ‘కాంగ్రెస్‌ నాయకులను నిలదీయండి’



నర్సంపేట రూరల్‌: పాత ముగ్దుంపురంలో కాంగ్రెస్‌ బాకీ కార్డులు పంపిణీ చేస్తున్న నాయకులు



పర్వతగిరి: మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు

నర్సంపేట రూరల్‌ : ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైందని గ్రామాలకు వచ్చే కాంగ్రెస్‌ నాయకులను నిలదీయాలని మండల ఎన్నికల పరిశీలకుడు నామాల సత్యనారాయణ తెలిపారు. నర్సంపేట మండలంలోని పాత ముగ్దుంపురం, జీజీఆర్‌పల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్‌ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తున్నా కనీసం అమలు చేయక పోవడం దారుణమని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్‌ పార్టీ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యుడు కొడారి రవి, మోటూరి రవి, బండారు రమేష్‌, తుత్తురు రమేష్‌, చిన్నపల్లి నర్సింగం, కత్తుల కుమారస్వామి, గడ్డం కొమురయ్య, తుత్తూరు సాంబయ్య, బండారి మల్లయ్య, శీలం రవి, పత్రి కుమారస్వామి, వెంకటేశ్వర్లు, నవీన్‌, కట్టయ్య, ప్రకాశ్‌, లింగయ్య, అశోక్‌ పాల్గొన్నారు.

**గులాబీ జెండా ఎగురేస్తాం..**

రాయపర్తి : స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని తిర్మలాయపల్లి, కాట్రపల్లి, గన్నారం గ్రామాల్లో పార్టీ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిర్మలాయపల్లి గ్రామంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో అనిమిరెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్‌ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేస్తూ కాంగ్రెస్‌ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల క్లస్టర్‌ ఇన్‌చార్జ్‌లు గజవెల్లి ప్రసాద్‌, చిలువేరు సాయి, మండల శ్రీధర్‌, దోకుడు దేవేందర్‌, గుడి యుగేందర్‌ రెడ్డి, బోనగిరి ఎల్లయ్య, ఎండీ అన్వర్‌, గుమ్మడి రాజు శ్రీను, కత్తి సోమన్న, కత్తి యాకయ్య, రాంపెల్లి రాజాలు, చెనబోయిన యాకయ్య, మొర్రి రాజేందర్‌, బూడిద సోమయ్య, బూడిద శ్రీధర్‌, గుడి యుగేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌ జెండా ఎగురడం ఖాయం**

పర్వతగిరి : మండలంలో బీఆర్‌ఎస్‌ జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్‌ బాకీ కార్డులు పంపిణీ చేస్తూ ప్రచారం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దుర్గామాత విగ్రహ ఊరేగింపు



నర్సంపేట : నర్సంపేటలోని ఎన్‌జీఓఎస్‌ కాలనీలో విశ్వబ్రాహ్మణ సేవ ఉత్సవ కమిటీ నిర్వాహణ అధ్యక్షుడు కురిమిళ్ల సుదర్శనచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను శనివారం రాత్రి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సిద్దోజు లక్ష్మణచారి, గోగోజు వెంకటేశ్వర్లు, పబ్బోజు సత్యనారాయణ, మొగులోజు కోటిలింగాచారి, జగదీశ్వరచారి, బ్రహ్మాచారి, దూపటి మల్లయ్య, దొడ్డ రమేష్‌, గుంటి సంజీవ, రాగి నరేష్‌, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక చేయూత

ఆత్మకూరు : తమతో చదువుకున్న పూర్వ విద్యార్థుల కుటుంబాలకు తోటి మిత్రులు చేయూతనందించారు. ఆత్మకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో 2005-2006 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌ పూర్వ విద్యార్థులు ఆదివారం బాధిత మిత్రుల కుటుంబాలను పరామర్శించారు.

## ప్రమాదకరంగా సంగెం-గవిచర్ల రోడ్డు




సంగెం మండల కేంద్రం నుంచి గవిచర్ల రోడ్డులో మలుపుల వద్ద రోడ్డుపైకి వచ్చిన ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు

**మలుపులు.. ఆపై ముళ్లపొదలు**
- ఆదమరిస్తే.. అంతే సంగతి
- ఎదురుగా వచ్చే వాహనాలు కానరాక ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

సంగెం : ఆదమరిస్తే.. అంతే సంగతి అన్నట్లుగా ఉంది ప్రయాణికుల పరిస్థితి.. నిత్యం ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. సంగెం మండల కేంద్రం నుంచి గవిచర్లకు వెళ్లే చెరువు కట్టపై పంచాయతీరాజ్‌ రోడ్డుకు పదుల సంఖ్యలో మలుపులున్నాయి. దీనికి తోడు ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు బీటీ రోడ్డుపైకి వచ్చి ఎదురుగా వచ్చే వాహనాలు కానరాక పలుమార్లు వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. సంగెం మండల కేంద్రం మీదుగా పలు గ్రామాల నుంచి నిత్యం విద్యార్థులు మోడల్‌ స్కూల్‌కు వెళ్లి వస్తుంటారు. మండలంలోని షాపూర్‌, లోహిత, పెద్దతండా, రామచంద్రపురం, గవిచర్ల గ్రామాల ప్రజలతో పాటుగా వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాల ప్రజలు నిత్యం వివిధ గ్రామాలకు వచ్చి వెళ్తుంటారు. గవిచర్లతో పాటుగా మండలంలోని రామచంద్రాపురం, లోహిత, షాపూర్‌, పెద్దతండా గ్రామాల్లో ఏమైనా జరిగితే 108, 100 డయల్‌ వాహనాలు, పెట్రోలింగ్‌ పోలీసులు త్వరగా చేరుకోవాలంటే దారికి ఇరువైపులు ముళ్లపొదలు, ఇతర మొక్కలు అడ్డురావడం వల్ల రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు కానరావడం లేదు. ఇక మూలమలుపుల వద్ద మరింత ఇబ్బందిగా మారింది. ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. ప్రమాదాల తీవ్రత పెరిగి ప్రాణాలు గాలిలో కలిసిన తర్వాత స్పందిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు ఇరువైపుల ఏపుగా పెరిగిన ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని పలువురు కోరుతున్నారు.

### భయంతో ప్రయాణిస్తున్నాం..



గవిచర్ల-సంగెం రోడ్డుకు ఇరువైపుల పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. ఆటోలు, కార్లు, ఎడ్లబండ్లు ఎదురుగా వస్తే కనీసం ద్విచక్ర వాహనం పక్కకు తప్పుకోలేని పరిస్థితి. మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కానరాక పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి ప్రమాదాలను నివారించాలి.

- గూడ ఉమేందర్‌, గవిచర్ల

### పిచ్చిమొక్కలు తొలగిస్తాం..

గ్రామపంచాయతీల నుంచి గాని, పీఆర్‌ నిధుల నుంచి గాని రహదారికి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తాం.

- అభిరామ్‌, పీఆర్‌ ఏఈ

## ఎమ్మెల్యే దొంతికి పరామర్శ




నర్సంపేట : కాంతమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

నర్సంపేట: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఆదివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఎమ్మెల్యే మాతృమూర్తి దొంతి కాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. హనుమకొండలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే దొంతితోపాటు ఆయన సోదరులు రాంరెడ్డి, భగవాన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిని పరామర్శించారు. అలాగే, మంత్రి సీతక్క శనివారం అర్ధరాత్రి నివాళులర్పించారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు బలరాంనాయక్‌, కడియం కావ్య, ప్రభుత్వ విప్‌, డోర్నకల్‌ ఎమ్మెల్యే డాక్టర్‌ రామచంద్రు నాయక్‌, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్‌ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణవరదరాజేశ్వర్‌రావు, కుడా చైర్మన్‌ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీసీబీ చైర్మన్‌ మార్నేని రవీందర్‌రావు, డాక్టర్లు ఉప్పునూతుల సంపత్‌, సాగర్‌ తదితరులు పరామర్శించారు.

**దొంతి కాంతమ్మకు నివాళి**

నర్సంపేట రూరల్‌ : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ(88) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. హనుమకొండలోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వగృహంలో కాంతమ్మ పార్థివదేహంపై చెన్నారావుపేట మండల కాంగ్రెస్‌ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు సాదు కొమురారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సిద్దన రమేష్‌, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మొగిళి వెంకట్‌, భూక్య గోపాల్‌నాయక్‌, దొంతి బాబు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు..



దుగ్గొండి: సాయికుమార్‌ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

దుగ్గొండి : మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన దుగ్గొండి మాజీ ఎంపీటీసీ జిల్లెల సాయికుమార్‌ మృతదేహాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. మృతుని భార్య రమ, కుమారుడు, కూతురును ఓదార్చారు. రూ.20వేల ఆర్థికసాయాన్ని అందించారు.ఆకుల శ్రీనివాస్‌, సుకినె రాజేశ్వర్‌రావు, పొన్నం మొగిలి పాల్గొన్నారు.

**సంగెంలో..**

సంగెం : మండల కేంద్రానికి చెందిన ఉద్యమకారుడు బొమ్మగాని సదానందం కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క ఆదివారం పరామర్శించారు. సదయ్య తండ్రి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటకు చెందిన ఎలంశెట్టి ప్రసాద్‌ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. కాగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్‌ నాయకుడు గుగులోత్‌ లక్ష్మణ్‌ నాయక్‌, ముద్దంగుల రవి తదితరులు ఆదివారం పరామర్శించారు.

## గీసుకొండలో వేడెక్కిన రాజకీయం

- జెడ్పీటీసీ, ఎంపీపీ పదవులు ఎస్సీకి రిజర్వ్‌

గీసుకొండ : మండలంలో ప్రధాన పార్టీల నాయకులు ఊరూరా సమావేశాలు నిర్వహిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. అయితే ఈసారి ఎంపీపీ, జెడ్పీటీసీ పదవులు ఎస్సీ జనరల్‌కు కేటాయించడంతో కొంత కాలంగా ఈ పదవులపై ఆశలు పెంచుకున్న బీసీ సామాజిక వర్గం నేతలు డీలాపడ్డారు. తమకు అరుదుగా దక్కిన అవకాశాన్ని ఆసరాగా చేసుకుని ఎస్సీ వర్గంలోని ప్రధాన పార్టీల నాయకులు మండల అధికార పీఠాన్ని కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. తమ గాడ్‌ ఫాదర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ జెడ్పీటీసీ, ఎంపీటీసీ టికెట్లను తమకు కేటాయించే విధంగా ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలో బలంగా ఉన్న కాంగ్రెస్‌లో రెండు వర్గాలు ఉండటంతో ఆయా వర్గాల వారు తమవైపు నుంచి పోటీ చేసే అభ్యర్థులను గుర్తించడం, జెడ్పీటీసీ, ఎంపీపీ పదవులను గెలుపొందటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

### క్లుప్తంగా

**గౌడ సంఘం కమిటీ ఎన్నిక**



పర్వతగిరి : మండలంలోని రావూరు గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చీకటి ఎల్లగౌడ్‌, అధ్యక్షుడిగా బండి భాస్కర్‌, ఉపాధ్యక్షుడిగా కొంకాల గౌరయ్య, సారకొల్ల గౌడ్‌గా బండి సతీష్‌గౌడ్‌, కార్యదర్శిగా చీకటి సాయిలుగౌడ్‌, కోశాధికారిగా మోటపోతుల కేదారి, కార్యవర్గ సభ్యులు బండి పెద్ద ఎల్లగౌడ్‌, చీకటి శ్రీధర్‌ ఎన్నికయ్యారు.

**ప్రెస్‌క్లబ్‌ నూతన కమిటీ..**



రమేశ్‌



రామ్మోహనాచారి

నర్సంపేట రూరల్‌ : చెన్నారావుపేట మండల ప్రెస్‌క్లబ్‌ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బొనగాల రమేష్‌, ప్రధాన కార్యదర్శిగా కాసుల రాంమోహనాచారి, కార్యవర్గ సభ్యులుగా పదిడం శోభన్‌, మహమ్మద్‌ అబ్దుల్‌ వహీద్‌, గుగులోత్‌ నర్సింహా, సుమన్‌, పాలడుగుల దేవరాజు, కుండె కర్ణాకర్‌, ముత్యం రాజు, శంకేసీ రంజిత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**సన్మానం**



రాయపర్తి : మండలంలోని బంధనపల్లి గ్రామానికి చెందిన ఇల్లందుల రాకేష్‌ గ్రూప్‌-1 ఫలితాల్లో ప్రతిభ చూపి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామస్తులు రాకేశ్‌ ఇంటి వద్దకి చేరుకొని ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందించి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు మంద సుమన్‌, పసులాది ప్రశాంత్‌, ఐత అమరేందర్‌, డెక్క శివకృష్ణ,రాజీవ్‌, బర్ల సిద్ధు, ఇల్లందుల శ్రీనివాస్‌, అరవింద్‌ తదితరులు పాల్గొన్నారు.

**వ్యాయామ ఉపాధ్యాయుడు రఘువీర్‌కు..**



వర్ధన్నపేట : మండలంలోని ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు జలగం రఘువీర్‌ను ఆదివారం ఉమ్మడి జిల్లా వెలమ సంఘం ఆధ్వర్యంలో హనుమకొండలో ఘనంగా సన్మానించారు. 29ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా సీతానగరం, నల్లబెల్లి, ఉప్పరపల్లి, గొర్రెకుంట, ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందించి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందాడని, ఆయన సేవలను గుర్తించి సన్మానించినట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు నడిపల్లి వెంకటేశ్వర్‌రావు, భూపాలపల్లి అడిషనల్‌ కలెక్టర్‌ ఎస్‌.రవి, ములుగు జెడ్పీ సీఈఓ మట్టపల్లి సంపత్‌రావు, నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్‌, స్వామిరావు, వెంకటేశ్వర్‌రావు, రంజిత్‌, బుచ్చిబాబు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

**గుండెపోటుతో మహిళ మృతి**



సహస్ర (ఫైల్‌)

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన వివాహిత మామిండ్ల సహస్ర(28) ఆదివారం గుండెపోటుతో మృతి చెందింది. కాగా ఇటీవల మండల వ్యాప్తంగా గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయి.

**అనారోగ్యంతో ఎంసీపీఐ(యూ) కార్యకర్త..**



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్‌ కాలనీకి చెందిన ఎంసీపీఐ(యూ) కార్యకర్త ధర్మారపు వెంకన్న (55) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్‌, రాష్ట్ర కమిటీ సభ్యుడు కన్నం వెంకన్న, డివిజన్‌ కార్యదర్శి ఎండీ రాజాసాహెబ్‌, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, నాయకులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి.. వెంకన్న మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. పట్టణ నాయకులు మోటం సురేష్‌, కాలనీ వాసులు మేడిద ప్రమీల, యాదగిరి, పుట్టపాక సునీత, కార్తీక్‌, రాజు, అచల, రతన్‌, తదితరులు పాల్గొన్నారు.